కథ

# తీర్పు

## –డాక్టర్ షహనాజ్ బతుల్

బోయ్ పిలుపు విని, బయటికి వచ్చి పేపర్ తీసుకున్నాను. పేజీలు తిప్పుతుండగా నన్నాకర్షించిందా ప్రకటన.

'సహాయం చేయాలని వున్న గొప్ప మనసున్న దాతలు, ఒక నిర్భాగ్యుణ్ణి, ఒక అసహాయుణ్ణి ఆఖరి క్షణాల్లో వున్న వ్యక్తికి సాయం చేసి పుణ్యం కట్టుకోవడానికి ముందుకు రండి'.నా వయసు డెబ్బయ్ రెండేళ్ళు. నాకు పక్షవాతం వచ్చింది. కదలలేని స్థితిలో వున్నాను. నా కెవ్వరూ లేరు. నేను ఆస్పత్రిలో ఆఖరు క్షణాలు లెక్క బెట్టుకుంటూ వున్నాను. వైద్యానికై కొంత డబ్బు అవసరం వున్నది. ఎవరైనా పుణ్యాత్ములు ఆర్థిక సహాయం చేసి, పుణ్యం కట్టుకోండి. నేను రాయలేను. కాబట్టి ఈ ప్రకటనను వేరొకళ్ళ చేత రాయిస్తున్నాను.

నేను, నా కొడుకు పెళ్ళయ్యాక ఎవ్వరితోనూ చెప్పుకోలేని తప్పు చేశాను. ఆ తప్పుకు శిక్ష ఇప్పుడు అనుభవిస్తున్నాను. పశ్చాత్తాపంతో కుమిలిపోతున్నాను. దయచేసి క్షమించి సహాయం చేయండి. దేవుణ్ణి ప్రతి రోజూ క్షమాపణ అడుగుతూనే వున్నాను. దాతల్లారా! దయచేసి నన్నాదుకోండి.

–ఇట్లు
–భవదీయుడు
–సీతారామయ్య.

ఒక పక్క ఫొటో వుంది. ఒక్కసారి నా గుండె బరువైనట్టుగా అన్పించింది. నా కళ్ళలో నీళ్ళు వచ్చాయి. ఫొటోను పరీక్షగా చూశాను. నా వూహ కరెక్ట్. ఆయన మా తాతయ్య.

నేనుండి కూడా తాతయ్య ఒంటరి వాడయ్యాడు. అసలు అటువంటి పరిస్థితి ఎలా వచ్చింది? ఈ ప్రకటన చదివితే ఎవరికైనా ఆయనమీద జాలి కలుగుతుంది.

కాని నాకు తెలుసు. ఆయన చేసింది క్షమించరాని తప్పు ఫలితంగా నేను నా తల్లిని కోల్పోయాను.

తల్లి ఒడిలో గడపాల్సిన వాణ్ని. ఆయాల ఒడిలో ఆడుకున్నాను. తల్లి పాలకి బదులు డబ్బా పాలు తాగాను. నేను నడక నేర్చినప్పుడు నా నడక చూసి ఆనందించడానికి తల్లి లేదు. మాటలు నేర్చినప్పుడు నా మాటలు విని, పొంగిపోయే తల్లి లేదు.

స్కూల్లో చేరినప్పుడు పనిమనిషి స్కూలుకి వచ్చి ఇంటికి తీసుకెళ్ళేది. వెళ్ళేటప్పుడు నాన్న వదలివేసి వెళ్ళేవాడు.

తల్లి లేని పిల్లల జీవితం ఎంత దుర్భరమో అనుభవించిన నాకు తెలుసు.

నేను స్కూల్లో వున్నప్పుడే నాకు సవతి తల్లి వచ్చింది. నాన్న అమ్మను బాగా ప్రేమించేవాడు. అమ్మను ఎప్పుడూ తల్చుకుంటుండేవాడు. కాని తనకిష్టం లేకపోయినా నాకోసం నాయనమ్మకిచ్చిన మాట కోసం రెండో పెళ్ళి చేసుకున్నారు.

సవతి తల్లి పోషణ ఎలా వుంటుందో నాకు తెలుసు. నేను ఎన్ని కష్టాలు అనుభవించానో, ఎలా జీవించానో చెప్పడానికి మాటలు చాలవు.

తాతయ్య పేరు వింటే అమ్మ గుర్తుకొచ్చింది. బాగా ఏడొపొచ్చేస్తుంది.

లోపలకు వెళ్ళి పెట్టె లోపల నుంచి అమ్మ డైరీ బయటకు తీశాను. చదవడం మొదలుపెట్టాను.

*3–12–70*

ఈరోజు నాకు పెళ్ళి చూపులు. కాలేజీకి సెలవు పెట్టాను. రేఖను పిలిపించారు. తను నా ప్రాణ స్నేహితురాలు. తను నాకు తోడుగా వుండాలి. లేకపోతే నాకు భయం.

తనే వచ్చి నన్ను అలంకరించింది. తనూ, వదినా కలసి నన్ను హాల్లోకి తీసుకొచ్చి కూర్చోబెట్టారు.

ఎటువంటి ప్రశ్నలేస్తారోనని భయపడ్డాను. కాని అబ్బాయి ఎక్కువగా ప్రశ్నించలేదు. తలెత్తి చూడమంటే కొద్దిగా తలెత్తి చూశాను. కాని సరిగ్గా చూడలేదు.

అత్త మామలు కూడా ఎక్కువగా ప్రశ్నలు వేయలేదు. పెద్దవాళ్ళు మాట్లాడుకున్నారు. వివాహం నిశ్చయమైంది. అబ్బాయి ఇంజనీర్. మాఘమాసంలో వివాహం జరపాలని నిర్ణయించారు. అంటే పెండ్లయ్యాకే పరీక్షలు. పరీక్షలయ్యాకే అత్తవారింటికి వెళ్ళాలి.

నేనదృష్టవంతురాలినని అందరూ అన్నారు.



*2–2–71*

రేపే నా వివాహం. ఏమిటో భయంగా వుంది. అమ్మను, నాన్ననూ వదలి వెళ్ళాలంటే బెంగగా వుంది. నన్ను సొంత చెల్లెలిలాగా ఆదరించే వదినెను వదిలి ఎలా వెళ్ళాలి? అనుకున్నాను.

వదినా! నా ఆడపడుచును కూడా సొంత చెల్లెలిలాగా చూసుకుంటాను అని మనసులో అనుకున్నాను.

అందరూ పెండ్లి పనులతో హడావిడిగా తిరుగుతున్నారు. రేఖను పిలిపించాను. తను మా ఇంట్లో మనిషిలా కలిసిపోయి పనులన్నీ చేస్తోంది. రేఖా, వదినా కలసి నన్నాటలు పట్టిస్తున్నారు. దేవుడికి కృతజ్ఞతలు తెలుపుకున్నాను మంచి భర్త దొరుకుతున్నందుకు. అతని తల్లిదండ్రులు కూడా మంచి



వాళ్ళని విన్నాను.

*2-5-71*

ఈ రోజు నేను అత్తవారింట్లో అడుగుపెట్టాను. ఫైనల్ పరీక్షలయ్యాక కోడల్ని తీసుకెళ్తామన్నారు. కాబట్టి పరీక్షలు రాసి వచ్చాను. నాకు హారతిచ్చి సాదరంగా తీసుకెళ్ళారు. అత్తయ్య ఎంతో ఆప్యాయతతో పలకరించారు.

*10-5-71*

నేను అత్తవారింటికి వచ్చి వారం రోజులైంది. ఇప్పటివరకూ వంట చేయనివ్వలేదు. మామయ్య గారు ఎంతో అభిమానంగా "శాంతమ్మా" అంటూ ఆప్యాయంగా పలుకరిస్తారు.

నన్ను ప్రేమించే భర్త, కన్నకూతురిలా ఆదరించే అత్తమామలు, నా పేరు లోనే కాదు, జీవితం లోనూ శాంతి వుంది. నేనెంత అదృష్టవంతురాల్ని! దేవుడికి మరోమారు కృతజ్ఞతలు చెప్పుకున్నాను.

నాకేది కావాలో నేను చెప్పకుండానే అమరుస్తున్నారు. నేను కూడా ఆయనకు కావలసినవి అమర్చిపెట్టి, ఇల్లాలిగా నా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

*3-7-71*

రెండు నెలలైనా ఇంతవరకూ అత్తింట్లో వంట చేయలేదు. ఈ రోజు ఎలాగైనా నా చేతి వంట ఆయనకు రుచిచూపాలి అనుకున్నాను. నాకు వంట సరిగ్గా రాదు. అయినా చేయాలని కోరిక.

అందుకే అత్తగారిని బ్రతిమిలాడి ఒప్పించాను. సరే చెయ్యి! అన్నారు. సంతోషంగా వండి డైనింగ్ టేబుల్ మీద అమర్చాను.

ఆయన అద్భుతంగా వుందంటూ తిన్నారు. అత్తగారు మౌనంగా తింటున్నారు. మామయ్య గారు ఏమీ చెప్పలేదు. కాని నాకు ముద్ద దిగలేదు. బాగా లేకపోయినా ఎవ్వరూ ఏమీ అనలేదేమిటి?

నేను బాధపడతానని ఎవ్వరూ ఏమీ అనలేదు. నాకే ఏడుపు వచ్చేసింది. రూమ్‌లో కొచ్చేసి ఏడుస్తున్నాను.

"శాంతీ! ఇప్పుడేమైందని? ఎందుకేడుస్తున్నావ్?" అడిగారాయన.

"నాకు వంట సరిగ్గా రాదండీ!" అన్నాను.

"ఆ విషయం నాకు తెలుసు. చేస్తూ వుంటే అదే వస్తుంది" అంటూ వూరడించారు.

*10-9-71*

నేను తల్లిని కాబోతున్నాను. నాకంటే ఎక్కువగా సంతోషించింది ఆయన. ఎంతకాలం తర్వాత ఇంట్లో చిన్నపిల్లాడు రాబోతున్నాడు! అని సంతోషించారు అత్తామామలు.

*5-12-71*

నన్ను చాలా అపురూపంగా చూసుకుంటున్నారు. దేవుడా! ఆయన జీవితాంతం నన్నిలానే ప్రేమించాలి అని ప్రార్థించాను.

*6-9-72*

బాబు పుట్టి అప్పుడే ఆరు నెల్లైంది. బాబుకి రఘు అని పేరు పెట్టాము. ఒక పన్ను వచ్చింది. అత్తామామలు బాబుని వదలడం లేదు.

ఈ రోజు అత్తగారు గుడికి వెళ్ళారు. బాబు ఉయ్యాల్లో నిద్రపోతున్నాడు. నేనూ, మామగారూ ఇద్దరమే ఇంట్లో వున్నాము.

ఇంతలో "శాంతమ్మా" అంటూ మామగారు పిలిచారు.

వెళ్ళి వాళ్ళ గది గుమ్మం దగ్గర ఆగిపోయాను. "కాఫీ కావాలమ్మా. చేసివ్వగలవా?" అనడిగారు.

నేను కాఫీ చేసి అక్కడ పెట్టేసి వస్తుంటే "శాంతమ్మా! నీతో కొంచెం మాట్లాడాలి" అన్నారు. లోపలికి వెళ్ళాను.

"వచ్చి కూర్చో!" అన్నారు. మంచం మీద కూర్చున్నాను.

ఎప్పుడూ ఆప్యాయంగా పలకరించే మామయ్య చూపు భయంకరంగా వుంది. ఎందుకో తెలియదు కాని నాకు భయమేసింది.

తలుపు వేశారు. భయం భయంగా ఆయన వంక చూస్తున్నాను. మంచం మీద కూర్చుని నా భుజం మీద చేయి వేశారు. ఒక తండ్రి కూతురి భుజం మీద చేయి వేసినట్టుగా లేదు.

నేనింత వరకూ ఆయనలో ఒక తండ్రినే చూశాను. కానీ ఇప్పుడు మామగారి నిజస్వరూపం ఇదా అనుకున్నాను.

ఉయ్యాలలో నిద్రపోతున్న బాబు లేచినట్టున్నారు. ఏడుస్తున్నాడు. నేను కదలబోయాను. కాని మామగారు లేవనివ్వలేదు. చేతులు జోడించి వేడుకున్నాను. నా తండ్రి లాంటి వారని. ఇలా ప్రవర్తించడం తగదని.

కాని ఆయనలో విచక్షణా జ్ఞానం లేదు. ఆయన



## కాలు జారిన కరిష్మా

సినిమాల్లో ఈ మధ్య పెరిగిన పాటలూ, డ్యాన్సులూ ఇంపార్టెన్స్ పుణ్యాన హీరో హీరోయిన్లు చాలా కష్టాలు పడాల్సి వస్తోంది. హీరోయిన్ల పరిస్థితి మరీనూ. పెద్ద పెద్ద హీల్స్ వేసుకుని ఆ స్టెప్పులు వేసి ఇంటి కెళ్లేసరికి మోకాళ్లు, పాదాలు బెణుకులు పడుతున్నా యట. అలా ఓ షూటింగ్‌లో కాలు జారిన కరిష్మా ఓ వారం రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది.

పశుత్వం ముందు నేనోడిపోయాను. ఏడ్చి ఏడ్చి అలసి పోయాను.

*7-9-72*

నిన్న జరిగిన విషయం ఇంట్లో ఎవ్వరికీ తెలియదు. శ్రీవారితో, అత్తగారితో ఈ విషయం ఎలా చెప్పను! చెప్పినా వాళ్ళు నమ్మరు. ఈరోజు చనిపోవాలని నిర్ణయించుకున్నాను. బాబుని హృదయానికి హత్తుకుని తనివితీరా ముద్దులు పెట్టుకున్నాను.

నీకోసం బ్రతకాలనుకున్నాను రా కన్నా! కానీ నేను జీవించి వుండటానికే అనర్హురాలినిరా! నన్ను క్షమించు. ఆయన నిన్ను తల్లీదండ్రీ అయ్యి పెంచగలరు. ఆ నమ్మకం నాకుంది. నీవెక్కడ వున్నా సంతోషంగా వుండాలి బాబూ!. ..

*** *** ***

అమ్మ డైరీ చదవటం పూర్తయ్యేసరికి నా కళ్ళలో నీళ్ళు. అమ్మ ఆరోజే ఉరేసుకుని చనిపోయిందని నాన్నగారు చెప్పగా విన్నాను. ఆవిధంగా అమ్మ చావుకు కారణమయ్యాడు తాతయ్య.

నాన్న చాలా మంచివాడు. ఒక తండ్రిలా ఆదరించారు. తల్లిలా ఆప్యాయతలను పంచి ఇచ్చారు. తోబుట్టువులా అనురాగంగా చూశారు. గురువులా సలహాలిచ్చారు. స్నేహితునిలా ఆత్మీయంగా వుండేవారు.

నాన్న రెండో పెళ్ళి చేసుకున్నారు. పిన్ని సరిగ్గా చూడలేదు. అందుకే నన్ను హాస్టల్‌లో వుంచి చదివించారు.

నాన్నకు ఎప్పుడైతే అమ్మ చావుకు కారణం తెలిసిందో అప్పుడే తాతయ్య నుంచి వేరయ్యారు. ఆ తర్వాత తాతయ్య గురించి తెలియలేదు. నేను స్కూల్లో వున్నప్పుడు మొదటి సారి అమ్మ డైరీ చదివాను. అప్పట్నుంచీ తాతయ్యంటే అసహ్యం, ద్వేషం ఏర్పడింది.


నేను తాతయ్యను ఎప్పటికీ క్షమించలేను. నన్ను అమ్మలేని వాడ్ని చేసింది తాతయ్యే. తాతయ్యకు దేవుడు శిక్ష వేశాడు.

ఆయన చేసిన తప్పుకి పశ్చాత్తాపంతో క్షమించ గదా? నేను తల్లి లేక ఎంత బాధ పడ్డాను?

అమ్మ తిరిగి వస్తుందా? నా బాల్యం తిరిగి వస్తుందా? తాతయ్యకు ఆర్థిక సహాయం చేయాలా? ఎందుకు చేయాలి? చావనీ! చచ్చిపోయే వరకూ ఛస్తూ బ్రతకనీ! నాకు తాతయ్యను చూడాలని లేనేలేదు.

తాతయ్య ఫొటో చూశాను కాబట్టి ఇప్పుడు పేపర్లో ఫొటో చూసి గుర్తు పట్టాను. నాన, తాతయ్య ఇంటి నుంచి వచ్చేసిన సంవత్సరానికి నాయనమ్మ చనిపోయిందని విన్నాను.

నేను బి.టెక్. చేసి ఎమ్.టెక్. చదివి ఉద్యోగంలో స్థిరపడ్డాను. ఏడాది క్రితమే వివాహమైంది. నా శ్రీమతి కావ్య నాకు అనుకూలంగా నడుచు



## అమితాబ్, నానా పటేకర్ జంట

మేహుల్‌కుమార్ అనే నిర్మాత 'కొహ్రామ్' అనే సినిమాని అమితాబ్ బచ్చన్– నానా పటేకర్‌లతో చాలా లో ప్రొఫైల్‌లో మొదలు పెట్టాడు. మొదలుపెట్టి చాలా కాలమైనా నానా పటేకర్ 'వజూద్' సినిమా చేదేయడంతోనూ, అమితాబ్ పరిస్థితి కూడా గొప్పగా లేకపోవడంతో ఎందుకు దూరానా? అని మేహుల్ బాధపడుతున్నట్లుగా తెలిసింది.

కుంటుంది. నాకు ఎప్పుడూ మంచి సలహాలనే ఇస్తుంది.

నాన్నగారు నా వివాహం చూశాకే చనిపోయారు. ఇప్పుడు తాతయ్య ప్రకటన చూశాక అందర్నీ గుర్తు చేసుకుంటున్నాను.

నాలో తాతయ్య ఎడల పగ, ద్వేషం, శత్రు భావం లేకపోతే ఈపాటికి ప్రకటన చూడగానే సంతోషంతో ఎగిరి గంతేసి, ఆఖరి రోజుల్లో తాతయ్యను నా వద్దకు తెచ్చుకునేవాడిని కదా అనుకున్నాను.

నేనే కాదు ఎవ్వరూ ఆయనకు సహాయం చేయకూడదు.

"ఏమండీ! ఇందాకట్నించి పుస్తకాలు చదివి ఆలోచిస్తూ కూర్చున్నారు ఏమిటండీ!" అని శ్రీమతి అడిగేసరికి వాస్తవంలోకి వచ్చాను.

మౌనంగా పేపరు అందించి చదవమన్నాను.

'ఎవరితను! మీకు తెలుసా! పాపం సహాయం చేద్దామండీ!" అంది.

"అతను మా తాతయ్య. మా నాన్నకు నాన్న. మా అమ్మ చావుకు కారకుడు. నేను తల్లి లేని వాడినయ్యాను" అని చెప్పి అమ్మ డైరీని నేను చదవటం దగ్గర్నుంచి అన్ని విషయాలూ చెప్పి డైరీ చూపించాను.

"ఏమండీ! మీ తాతయ్య తప్పు చేసి వుండవచ్చు. పశ్చాత్తాపానికి మించిన శిక్ష లేదు. అందులోనూ ఆయన ఎలాగూ శిక్ష అనుభవించారు. కొడుకు తండ్రి ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోవడం మొదటి శిక్ష. మళ్ళీ ఈ వ్యాధీ, ఆర్థిక ఇబ్బందులూ, సేవ చేసే వాళ్ళు లేక నా అన్నవాళ్ళు లేక నరక యాతన అనుభవిస్తున్నారు. అది ఆయనకు దేవుడు వేసిన శిక్ష కాదంటారా? ఆపదలో వున్న వ్యక్తి ఎటువంటి వాడన్నది మనకనవసరం. ఈ ప్రకటన వేరే వ్యక్తి చేసి వుంటే అతను ఏమి తప్పు చేశాడో, ఎటువంటి తప్పు చేశాడో మీకు తెలిసే అవకాశం లేదు కదా? మీలో సహాయం చేసే గుణం, కరుణ, జాలీ వున్నాయి. మానవత్వం మూర్తీభవించిన వ్యక్తి మీరు. మీరు సహాయం చేయడతానికి నిరాకరించడానికి కారణం ఆయన చేసిన తప్పేమిటో మీకు తెలియడం. మీరు వెళ్ళి ఆయన్ని మనింటికి తీసుకురండి. నేను సంతోషంగా సేవ చేస్తాను. మనుక పుణ్యమూ వస్తుంది. మనం చేసేది మంచి పని కాబట్టి దేవుడు మనకు మంచే చేస్తాడు. అందులోనూ ఆయన ఎవరో కాదు. మీ నాన్నకు నాన్న. మీకు తాతయ్య" అంటూ నా కళ్ళు తెరిపించింది.

'కావ్యా! నీ మనసెంత మంచిదో' అనుకున్నాను.

ఆమె సలహాతో తాతయ్య వద్దకు వెళ్ళి నన్ను పరిచయం చేసుకుని తీసుకొచ్చాను. తాతయ్య సంతోషించాడు. నాకు మంచి పని చేశానన్న తృప్తి కలిగింది.